RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY

Published at Karimnagar circulated in : Telangana

సంచిక : 353 సంపుటి : 02 గురువారం 13-11-2025 పేజీలు -8 వెలః రూ. 05.00

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

---

తెలంగాణ స్టేట్ బ్యూరో పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524



## ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

న్యూఢిల్లీ,-నవంబర్ 12 అక్షరవేదం

ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం

-మిగతా 2 లో



## పీసీసీ చీఫ్ గానే ఉంటా

# కేబినేట్ పై ఆశలేదు

నాకు సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు'.

- మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది
- మంత్రి పదవి కోసం తానెప్పుడు అడగలేదు
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టీకరణ

హైదరాబాద్,-నవంబర్ 12 అక్షరవేదం

సీఎం రేవంత్ రెడ్డి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టతనిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తాను చాలా సంతోషంగా ఉన్నానని, మంత్రి పదవి కావాలని తాను ఎక్కడ అడగడం లేదని కూడా ఆయన వివరణ ఇచ్చారు. ' పార్టీ లో నేను ఆర్గనైజషన్ నుంచి వచ్చాను. పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తాను. నేను మంత్రి వర్గంలోకి వెళ్లాలని ఆరాటపడటం లేదు.

-మిగతా 2 లో




## ఢిల్లీ పేలుళ్లు ఉగ్రదాడే

- తీవ్రంగా ఖండించిన కేంద్రకేబినేట్
- మృతులకు మంత్రివర్గం సంతాపం
- ఉగ్రవాదంపై పోరు కొనసాగుతుందని ప్రకటన

న్యూఢిల్లీ

దిల్లీ పేలుడు ఘటనను ఖండించిన కేంద్ర కేబినెట్.. ఇది కిరాతక ఉగ్ర ఘాతుకంగా పేర్కొంది. ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది. ఈ ఘటనకు కారకులైన వారిని చట్టం ముందు నిలబెడతామని ఉద్ఘాటించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దిల్లీ కారు పేలుడు ఘటన నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. దర్యాప్తు కొనసాగుతున్న తీరు, భద్రతా చర్యలు, ఆయా సంస్థల మధ్య సమన్వయంపై దృష్టి సారించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా రెండు నిమిషాల పాటు కేంద్ర కేబినెట్ మౌనం పాటించింది. ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, తదితరులు పాల్గొన్నారు. ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌కు

-మిగతా 2 లో



## బంగ్లాలో శాంతియుత వాతావరణం రావాలి

- స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు జరగాలి
- అప్పుడే స్వదేశానికి వచ్చే విషయం ఆలోచిస్తా
- మాజీప్రధాని షేక్ హసీనా వెల్లడి

న్యూఢిల్లీ

: ప్రస్తుతం బంగ్లాలో అధికారంలో ఉన్న యూనస్ నేతత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తీవ్రవాద శక్తులకు అధికారం ఇస్తూ.. భారత్‌తో ఆ దేశ సంబంధాలను ప్రమాదంలో పడేస్తోందని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో తలెత్తిన ఉద్రిక్తతల కారణంగా ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమె తిరిగి తన స్వదేశానికి వెళ్లే విషయంలో అక్కడి ప్రభుత్వానికి కొన్ని షరతులు పెట్టారు. స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహించినప్పుడే తాను తిరిగి బంగ్లాదేశ్‌కు వస్తానని ఆమె స్పష్టం చేశారు. అలాగే బంగ్లాలో అవామీ లీగ్ పార్టీ పై నిషేధం ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు నిర్వహించాలని అక్కడి ప్రజలు కూడా కోరుకుంటున్నారని ఆమె తాజాగా పీటీఐకీ ఇచ్చిన ఈమెయిల్ ఇంటర్వ్యూలో చెప్పారు. మ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో బలమైన సంబంధాలు

-మిగతా 2 లో

## బీఆర్ఎస్ కేటీఆర్ ఖేల్ ఖతం

- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ భారీ విజయం ఖాయం అన్న వివేక్
- 25 నుంచి 30వేల మెజార్టీతో గెలుస్తున్నాం



మంచిర్యాల,-నవంబర్ 12 అక్షరవేదం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 నుంచి 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని.. ఈ ఎన్నికలో హస్తం పార్టీ విజయంతో కేటీఆర్ పని ఖతం కానుందని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల

-మిగతా 2 లో

## వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

- రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్
- రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు
- రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష



హైదరాబాద్, -నవంబర్ 12 అక్షరవేదం

వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణాశాఖ ఉన్నతాధికారుల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా నిరంతరం ఉండేలా ఎలాన్ ఆఫ్ యాక్షన్ చేపడుతున్నట్లు వివరించారు.

-మిగతా 2 లో

# బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

## ఇరు పార్టీల పాలనలో నల్లగొండకు అన్యాయం

- కృష్ణాజలాలు అందించడంలో రెండు ప్రభుత్వాలు విఫలం
- ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించలేక పోయారు
- జాగృతిజనం బాటలో కవిత ఘాటు విమర్శలు





నల్లగొండ, -నవంబర్ 12 అక్షరవేదం

తెలంగాణ వచ్చాక కూడా నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందలేదని నల్లగొండ జిల్లా కేంద్రంలో కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యాయి. ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనం బాట చేపట్టామని అన్నారు. జాగృతి జనం బాట'లో భాగంగా నల్లగొండ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో తన ఫ్లెక్సీలను తొలగించడంపై స్పందించారు. ఫ్లెక్సీలు తొలగించడానికి

-మిగతా 2 లో

## 26/11 ముంబయి దాడుల తరహాల పేలుళ్లకు కుట్ర

- భారీగా పేలుడు పదార్థాలు సిద్ధం చేస్తున్న ఉగ్రవాదులు
- ఢిల్లీ ఎర్రకోట పేలుడుతో తవ్వుతున్నకొద్దీ పలు విషయాలు వెల్లడి



2 లో

## మేడారంలో మంత్రుల పర్యటన

- పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు రాదు
- దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తాం
- పనులను పర్యవేక్షించిన మంత్రులు
- భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు




ములుగు,-నవంబర్ 12 అక్షరవేదం

మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,

-మిగతా 2 లో

## అమెరికాలో ప్రతిభావంతులు లేరు..

### విదేశీ ప్రతిభ అవసరమే : డొనాల్డ్ ట్రంప్



- అమెరికాకు చెందిన ఉద్యోగులు బయట నుంచి వచ్చే వారి దగ్గర నైపుణ్యాలు నేర్చుకోవాలి
- శ్రామిక శక్తి కొరతను తీర్చేందుకు విదేశీ ప్రతిభ అవసరం

న్యూఢిల్లీ -అక్షరవేదం

హెచ్-1బీ వీసాల విషయంలో కఠిన వైఖరి ప్రదర్శిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ .. తాజాగా తన స్వరం మార్చారు. విదేశీ ఉద్యోగుల నియామకాన్ని ఆపాలంటూ టెక్ సంస్థలను ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పుడు మాత్రం తన వైఖరి మార్చారు. అమెరికాకు విదేశీ ప్రతిభ ( అవసరమేనని స్పష్టం చేశారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఇంటర్వ్యూలో భాగంగా విలేకరు 'మన దగ్గర చాలా మంది ప్రతిభావంతులైన కార్మికులు ఉన్నారు' అని అనగా.. అందుకు ట్రంప్ 'లేదు, మన దగ్గర లేదు' అంటూ బదులిచ్చారు. 'మనదగ్గర అంత ప్రతిభగల వ్యక్తులు లేరు. బయటి నుంచి వచ్చే వారి దగ్గర నుంచి ప్రజలు నైపుణ్యాలను నేర్చుకోవాలి' అని వ్యాఖ్యానించారు.

-మిగతా 2 లో

## తమది పేదల ప్రభుత్వం





- పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం
- దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో చంద్రబాబు
- జగన్ హయాంలో అంతా విధ్వంసమేనని విమర్శలు

అన్నమయ్య,

తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా

-మిగతా 2 లో

# ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

మొదటి తరువాయి

ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఆసపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స పొందుతున్న వారిని నేరుగా పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.

# ఢిల్లీ పేలుళ్లు ఉగ్రదాడే

మొదటి తరువాయి

కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో దీనికి ఆమోద ముద్ర వేసింది. దీని ద్వారా ఆరేళ్లపాటు రూ.25,060 కోట్లు కేటాయించనున్నారు. ఎగుమతుల ఎకో సిస్టమ్ బలోపేతానికే ఈ మిషన్‌ను తీసుకొచ్చారు. ఎగుమతిదారుల కోసం క్రెడిట్ గ్యారంటీ పథకం విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

# కేబినెట్ పై ఆశలేదు

మొదటి తరువాయి

నాకు సీఎంతో పాటు మంత్రివర్గం మొత్తం పూర్తిగా సహకారం అందిస్తున్నారు. నాకు, సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు'. అని మహేష్ గౌడ్ చెప్పారు. తెలంగాణలో కూడా ఓటు చోరీ జరిగిందన్న మహేష్ గౌడ్.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ చేసి ఎక్కువ సీట్లు గెలిచిందన్నారు. నిజామాబాద్‌లో ఓటు చోరీ చేసినట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీలో ఆధారాలను ఫిరోజ్ ఖాన్ బయట పెట్టాడని, ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తుందనుకోవడం లేదని కూడా టీపీసీసీ చీఫ్ చెప్పారు. ఫిరాయింపుల వ్యవహారం స్పీకర్ పరిధిలో ఉంది. దానం నాగేందర్ మా పార్టీ విధానాలు నచ్చి మాతో ప్రయాణిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కెసిఆర్ ఎందుకు ప్రచారం చేయలేదో ఆ పార్టీ నేతలే చెప్పాలి. ఇంపాంట్ వ్యక్తులకు కెసిఆర్ ఫోన్ లు చేసినట్లు మాకు సమాచారం ఉంది. ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరగడం దురదృష్టకరం. ఢిల్లీలో బాంబ్ బ్లాస్టింగ్, కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యమని ఆయన అన్నారు.

## బంగ్లాలో శాంతియుత వాతావరణం రావాలి

మొదటి తరువాయి

కొనసాగించామని, యూనస్ తన మూర్ఖత్వంతో వాటిని బలహీనపరుస్తున్నారన్నారని హసీనా విమర్శించారు. కష్ట సమయంలో ఆశ్రయం కల్పించినందుకు మోడీ ప్రభుత్వానికి, భారత ప్రజలకు ఈ సందర్భంగా ఆమె కతజ్ఞతలు తెలిపారు. తాను అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనలను పరిష్కరించడంలో తమ ప్రభుత్వం విఫలమైందని, అలాంటి భయంకరమైన ఘటనల నుంచి పాఠాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. సమయంలో విద్యార్థి నాయకులు కూడా బాధ్యత తీసుకొని ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. తనపై నమోదైన కేసుల విషయంలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో విచారణకు హాజరవడానికి తాను సిద్ధంగా ఉన్నానని షేక్ హసీనా తెలిపారు. యూనస్ ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను హసీనా ఖండించారు. అవన్నీ రాజకీయంగా తనను బలహీనపరచడానికి చేసిన కుట్రగా పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటి నుంచి ఆమె ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు.

# మేడారంలో మంత్రుల పర్యటన

మొదటి తరువాయి

కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని... ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని.. దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోడీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మేడారం అంటే తమ బంధం, భక్తి, భావోద్వేగం, బాధ్యత అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. మేడారంలో పది తరాలకు సరిపడ అభివృద్ధి చేస్తామన్నారు. దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడిపై రాజకీయాలు చేయొద్దని హితవుపలికారు. గతంలో వేసిన షెడ్లను తొలగించి పక్కకు పెట్టామన్నారు. మేడారంలో ఎలాంటి ప్రతిమలు లేకపోయినా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారన్నారు. సమ్మక్క - సారలమ్మ ఆదివాసీల అస్థిత్వానికి సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# అమెరికాలో ప్రతిభావంతులు లేరు..

మొదటి తరువాయి

అమెరికాలో అనుకున్న స్థాయిలో ప్రతిభావంతులు లేరని ట్రంప్ అంగీకరించారు. శ్రామిక శక్తి కొరతను తీర్చేందుకు విదేశీ ప్రతిభ అవసరమేనని నొక్కి చెప్పారు. దేశంలో పారిశ్రామిక, సాంకేతిక రంగాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలంటే విదేశీ ప్రతిభను ఉపయోగించుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. సరైన శిక్షణ లేకుండా తయారీ, రక్షణ రంగాల్లోని ముఖ్యమైన స్థానాల్లో నిరుద్యోగ అమెరికన్లను నియమించుకోలేమన్నారు. అమెరికాకు చెందిన ఉద్యోగులు బయట నుంచి వచ్చే వారి దగ్గర నైపుణ్యాలు నేర్చుకోవాలని ట్రంప్ సూచించారు.

# బీఆర్ఎస్ కేటీఆర్ ఖేల్ ఖతం

మొదటి తరువాయి

ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎలక్షన్స్‌లోనూ కాంగ్రెస్సే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. మంచిర్యాల జిల్లా భీమరం మండలం గొల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లలను వదిలారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 'రెండు నెలలుగా జూబ్లీహిల్స్ లో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇన్‌చార్జులుగా నేను, సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, డివిజన్లు, బూత్ లీడర్లు, కార్పొరేషన్ చైర్మన్లు చాలా శ్రమించాం. రెండు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని ఉన్నతమైన స్థాయికి తీసుకొచ్చాం. జూబ్లీహిల్స్ లోనూ మత్యకారులు కాంగ్రెక్ పార్టీకి మద్దతు ఇచ్చారు. నూరు శాతం రాయితీపై రిజర్వాయర్లు, చెరువులు, వాగులు, గుంటల్లో ఉచితంగా చేప పిల్లలు వేస్తున్నం. చెన్నూరులో మోడల్ ఫిష్ సెంటర్ ఏర్పాటు చేస్త. గొల్లవాగు ప్రాజెక్టును మా



నాన్న కేంద్ర మాజీ మంత్రి కాకా వెంకటస్వామి హయాంలో కట్టారు' అని వివేక్ గుర్తుచేశారు. 75 మార్కులు వచ్చిన విద్యార్థులకు తమ అంబేద్కర్ కాలేజీలో ఉచితంగా సీటు ఇస్తామని, ఇందుకు గానూ రూ.80 లక్షల వరకు ఖర్చు చేసినట్లు మంత్రి వివేక్ తెలిపారు. విశాఖ ట్రస్ట్ నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో రూ. 2.5 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక జూనియర్ కాలేజీ నూతన భవనాన్ని కలెక్టర్ కుమార్ దీపక్?తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వివేక్ విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలి సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం టీచర్ల కొరత లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్? పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక 51 వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. తాను చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిలో మొదటగా విద్యకే ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ఎక్కడ సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

# వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

మొదటి తరువాయి

అందులోభాగంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడానికి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్, పెనాల్టీతో పాటు ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటామని వివరించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు వివిధ ప్రాంతాల నుంచి సమాచారం అందుతుందని చెప్పారు. శాండ్, ల యాష్, స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ తరలించే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేపడతామన్నారు. అందుకోసం డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐలతో కూడిన బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్ల వారిని వేధించ వద్దని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక



ఆదేశాలు జారీ చేశారు. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ఓవర్ స్పీడ్ వాహనాలతోపాటు సీసీ బస్సులు సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జేటీసీ, డీటీసీలు ప్రతి వారం రెండుసార్లు అంతర్రాష్ట్ర సీసీ బస్సులను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. టిప్పర్లు, ట్రాలీలు టార్పాలిన్‌తో కప్పకుండా వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం చేవెళ్ల ప్రమాదం తర్వాత 2,576 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాటిలో 352 లారీలు, 43 బస్సులు ఉన్నాయని వివరించారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు వేగవంతం చేయాలని.. సిబ్బందికి శిక్షణ బాట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలకు ఉపాధి అవకాశాల కోసం మహిళా ఆటోలకు అనుమతులు మంజూరు చేయాలని మంత్రులను ఆదేశించారు. రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, చిల్డ్రన్ అవేర్‌నెస్ పార్కుల వద్ద చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే


మొదటి తరువాయి

పెద్ద మంత్రి అనుకున్నా అని విమర్శించారు. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తే.. ఫ్లెక్సీలు తొలగిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తాను ప్రస్తావిస్తున్నా అని, చేతనైతే ప్రభుత్వం సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. నల్లగొండకు కల్వకుంట్ల కవిత రానున్న నేపథ్యంలో ఆమె అభిమానులు కటౌట్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కటౌట్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. 'సుంకిశాల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరగాలి. నాగార్జున సాగర్ ఎడమ కాలువను రాష్ట్ర ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవాలి. కృష్ణా జలాలను నల్లగొండకు తీసుకురాకపోతే.. భూ నిర్వసితులతో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం' అని అన్నారు. 'బీఆర్ఎస్‌ను తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయినా కూడా కాంగ్రెస్ అదే నిర్లక్ష్యం చేస్తుంది. సీఎం ఆదేశాలను కలెక్టర్‌లు పట్టించుకోవడం లేదు. మా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎపిడ్యూరల్ మెడిసీన్ అందివ్వకపోవడం బాధ అనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎపిడ్యూరల్ మెడిసీన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలి. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తారో సీఎం చెప్పాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కవిత విమర్శించారు. గత 12 ఏళ్లలో పూర్తి స్థాయిలో జిల్లాకు కృష్ణా జలాలు అందాయో లేదో ఆలోచించాలని అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట అనలేదని.. ప్రాజెక్టుల పరిశీలనలో తాము వెళ్తే నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. నల్గొండ జీజీహెచ్ మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవన్నారు. ఐసీయూలో ఒక్కో బెడ్‌కు ఇద్దరిని పడుకోబెడుతున్నారని తెలిపారు. ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు లేకపోవడం బాధాకరమని కవిత అన్నారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ఎప్పుడు పూర్తి అవుతుందని ప్రశ్నించారు. భూదాన్ భూములు ఎందుకు వెనక్కి తీసుకోలేదని నిలదీశారు. నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ ఏపీ చేతిలో ఉందని.. లెఫ్ట్ బ్యాంక్ పూర్తిగా సెంట్రల్ చేతులో పెట్టారన్నారు. సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని... అందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. 20 శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడుతోన్న నిబంధనలను సడలించాలన్నారు. కాగా.. నల్గొండ పట్టణంలో పర్యటించిన కవిత.. .జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అయితే కవిత పర్యటన నేపథ్యంలో నల్గొండలో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను జాగృతి నాయకులు ఏర్పాటు చేశారు. కానీ రాత్రికి రాత్రే హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించారు. దీనిపై కవిత స్పందిస్తూ.. నల్గొండలో కోమటిరెడ్డికి తనకు పంచాయతీ లేదని.. కానీ తన ఫ్లెక్సీలు తొలగించారని మండిపడ్డారు. అరెస్టు చేసిన జాగృతి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై స్పందించేందుకు నల్గొండ వచ్చానని... పాలిటిక్స్ చేసేటప్పుడు గట్టి వాళ్లనే జాగృతి పోటీలో నిలబెడుతోందని అన్నారు. జాగృతి నాయకులతో పెట్టుకున్నోళ్లు బాగుపడలేదని కవిత వ్యాఖ్యలు చేశారు.

## 26/11 ముంబయి దాడుల తరహాల పేలుళ్లకు కుట్ర

**భారీగా పేలుడు పదార్థాలు సిద్ధం చేస్తున్న ఉగ్రవాదులు**
**ఢిల్లీ ఎర్రకోట పేలుడుతో తవ్వుతున్నకొద్దీ పలు విషయాలు వెల్లడి**

**న్యూఢిల్లీ,**
:ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో తవ్వే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుడుకు కారణమైన వైద్యుల టెర్రర్ మాడ్యూల్ వెనక పాక్ కేంద్రంగా



పనిచేస్తోన్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. దిల్లీలో వరుస పేలుళ్ల కోసం ఉగ్రవాదులు జనవరి నుంచి పథక రచన చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వీరి టార్గెట్ లిస్ట్‌లో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్ వంటి ఇతర ప్రముఖ కట్టడాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకోసం భారీగా బాంబులను కూడా తయారుచేస్తున్నట్లు పేర్కొన్నాయి. దిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది. జమ్మూకశ్మీర్, దిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతోంది. నిందితుల కార్యకలాపాలు, వారికి అందిన ఆర్థిక సహకారం గురించి ఆరా తీస్తోంది. ఇందులోభాగంగానే పలు అనుమానితులు, నిందితులను విచారించి వారి నుంచి కూపీ లాగుతున్నారు.

# తమది పేదల ప్రభుత్వం

మొదటి తరువాయి

ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించిన సీఎం చంద్రబాబు ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు. జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు.

# మైసమ్మ గుళ్ళు కూల్చివేసి మొసలి కన్నీరా..?

**-కాంగ్రెస్ వారు కూల్చనప్పుడు కట్టించుడెందుకో..?**
**-మైసమ్మ గుళ్లు కూల్చినోళ్లు తగిన ముల్యం చెల్లించక తప్పదు...**
**-ఇక్కడి పోలీసు, ఇంటలిజెన్స్ వ్యవస్థ ఎంచేస్తుంది.**
**-ఎమ్మెల్యే పూర్తి బాధ్యత వహించాలి**
**-గుళ్లకు కుల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి మాజీ కోరుకంటి చందర్**




అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్12
రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఈ ప్రాంతంలోని 46మైసమ్మ,వేల్పమ్మ అమ్మవారి దేవాలయాలను కుల్చినోళ్ల తగిన మూల్యం చెల్లించక తప్పదని... అధికారం ఉందని ఇష్టమొచ్చినట్లు చేస్తే చూస్తూ ఊరుకోబోమని.. .పారిశ్రామిక ప్రాంతంలో మైసమ్మ దేవాలయం కుల్చిన విధ్వంసకరులురా ఖబర్దార్ అంటూ రామగుండం మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ తీవ్రంగా హెచ్చరించారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వారం రోజుల క్రితం 46 మైసమ్మ గుళ్లను కూల్చడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రామగుండంలో ప్రజాస్వామ్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఈ ఊరు ప్రజలు మైసమ్మ తల్లిని మ్నెక్కే సంస్కృతి ఉందని అమ్మవారిని ఆరాధించడం ఇక్కడి ప్రజలకు అనవాయుతిగా వస్తుందని అందుకు విరుద్ధంగా ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా గుళ్లను కుల్చడం అరాచకం అన్నారు. గుళ్ల కుల్చివేతతో ఈ ప్రాంత హిందుత్వవాదులు ప్రజా సంఘాలు బిఆర్ఎస్ పార్టీ జేఏసిగా ఎర్పడి మున్సిపల్ కార్యాలయం ముట్టడి, రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. కూల్చివేతలతో కాంగ్రెస్ పార్టీ కి సంబంధం లేనప్పుడు గుళ్ల నిర్మాణం ఎందుకు చేస్తున్నరన్నారు.పారిశ్రామిక ప్రాంతాన్ని ఏం చేయాలనుకుంటున్నారు మాట్లాడితే కేసులు పెట్టడం ... ఎదురు తిరిగితే దాడులు చేయడం ఇక్కడ పరిపాటిగా మారిపోయిందని అన్నారు. ఇక్కడి పోలీసు వ్యవస్థ ఎంచేస్తుందని.. గుళ్లను కుల్చి వారం రోజులైనా కుల్చిన వారిపై చర్యలేవన్నారు. ఈ కూల్చివేతలు చేసింది సింగరేణా... మున్సిపలా ప్రజలకు తెలుపాలన్నారు. రామగుండం ఎమ్మెల్యే ఈ ఘటనకు భాద్యత తీసుకోవాలని బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేసిన 46 మైసమ్మ, వెల్పమ్మ గుళ్లను నిర్మాణం చేయాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మున్సిపల్ ఆఫీస్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేస్తమని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ, గోపు ఐలయ్య యాదవ్, బోడ్డు రవీందర్ మెతుకు దేవరాజు, నూతి తిరుపతి, మేడి సదానందం, దొమ్మేటి వాసు, సట్టు శ్రీనివాస్, జక్కుల తిరుపతి, వెంకట స్వామి,కోడి రామకృష్ణ ,చింటూ, కుమార్ నాయక్, అవునురి వెంకటేష్, బచ్చల రాములు, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు..!



అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్12
దేశంలో పెరుగుతున్న ఉగ్రవాద దాడులకు నిరసనగా ఎన్ ఎస్ యు ఐ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బుధవారం ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ు దేశ భద్రత పట్ల ప్రభుత్వం మరింత దృష్టి సారించాలనీ, నిరపరాధుల రక్తంతో ఆడుకునే ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మాట్లాడుతూ, “దేశం నేడు శాంతి భద్రతల దిశగా వెనుకడుగు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం మాటల్లోనే ముక్కు సూటిగా ఉండి, ఉగ్రవాదాన్ని పూర్తిగా అణచివేయడంలో విఫలమవుతోంది. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజల ప్రాణాల విలువను గుర్తించి, దేశ భద్రతకు ప్రాధాన్యం ఇస్తుంది” అన్నారు. అలాగే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మార్గదర్శకత్వంలో ప్రజల భద్రత, సామాజిక ఐక్యత, జాతీయ ఏకతా కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ముందుండి పోరాడుతుందని తెలిపారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో దేశం అభివృద్ధి కన్నా భయం వైపు నడుస్తోందని, ఇలాంటి దాడులు కేవలం అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు,నాయకులు తిప్పారపు శ్రీనివాస్, ఎండీ. ముస్తఫా, గట్ల రమేష్, చుక్కల శ్రీనివాస్, కొమ్ము వేణు, దొంత శ్రీను, ధూళికట్ట సతీష్, కుంట సది, పంజ శ్రీను,నాయిని ఓదెలు, మొభీన్, ఆరీఫ్, కనుకుంట్ల అశోక్, మహేష్ సిరిపురం, రాపెల్లి కార్తీక్, అడప కృష్ణ, గజబీంకార్ బాబు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కనకం గణేష్ పై దాడిని ఖండించిన దళిత నాయకులు

**-కులం పేరుతో దూషించి, దాడి చేసి హత్యాయత్నం చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి.**
**-గోదావరిఖని ఏసిపి, సీఐ ని కలిసి ఫిర్యాదు చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం.**



అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్12
గోదావరిఖని విటల్ నగర్ కు చెందిన దళిత నాయకుడు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు కనకం గణేష్ ను మంగళవారం రాత్రి అకారణంగా కులం పేరుతో దూషించి అతి దారుణంగా, దాడి చేసి హత్యాయత్నం చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం , బహుజన్ సమాజ్ పార్టీ, ధర్మ సమాజ్ పార్టీ ల ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ను, గోదావరిఖని వన్ టౌన్ సిఐ ని కలిసి ఫిర్యాదు చేశారు. అనారోగ్యానికి గురై ఆస్పత్రికి వెళ్లి వస్తున్న కనకం గణేష్ ను విటల్ నగర్ లోని ఒక కిరాణా షాపు వద్ద కూల్ డ్రింక్ తీసుకుంటున్న సమయంలో విటల్ నగర్ లో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ అక్రమంగా (మద్యం బెల్ట్ షాపు) నడుపుతున్న రంజిత్ యాదవ్ అనే వ్యక్తి, కనకం గణేష్ ను తన ఇంటి వద్ద దింపమని మాట్లాడి ఇంటికి వెళ్ళిన తర్వాత విపరీతంగా కర్రలు ఇనుప రాడ్లతో దాడి చేసి, మాదిగ కులం పేరుతో దూషించాడన్నారు. ఇంటి లోపలికి తీసుకువెళ్లి కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడమే కాక చంపేందుకు ప్రయత్నించారని ఎసిపికి, గోదావరిఖని వన్టౌన్ సిఐ కి చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బెల్ట్ షాపులు నడుపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న రంజిత్ యాదవ్ అతనికి సహకరిస్తున్న మాజీ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్ యాదవ్ పై అదే కాలానికి చెందిన ఒక నాయకుడు, ఎక్సైజ్ సీఐ కి ఫిర్యాదు చేస్తే, కనకం గణేష్ ఫిర్యాదు చేశాడన్న అనుమానంతో, గణేష్ పై దాడి కి పూనుకోవడం జరిగిందన్నారు. మాకు ప్రజా ప్రతినిధి ఉన్నడు మీరు ఏం చేస్తారో చేసుకోండి అంటూ దురుసుగా ప్రవర్తిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు, సంబంధం లేని విషయంలో కనకం గణేష్ ను అకారణంగా కులం పేరుతో దూషించి, కొట్టి, హత్యాయత్నం చేసిన, రంజిత్ కుమార్ అతనికి సహకరిస్తున్న చుక్కల శ్రీనివాస్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, హత్యాయత్నం కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, ఇరుగురాళ్ల కిష్టయ్య, బూడిద మహేందర్, పంజా అశోక్, బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య, నాయకులు రవికుమార్, పోచన్న, ఎంఏ కరీం, శనిగరపు చంద్రశేఖర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ కు ట్రాక్టర్ అందజేసిన యూనియన్ బ్యాంక్



అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్12
కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు రామగుండం నగర పాలక సంస్థకు రూ 9.40 లక్షల విలువ చేసే స్వరాజ్ ట్రాక్టర్ ను ట్రాలీ తో సహా బహుకరించారు. పెద్దపల్లి లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి హెచ్ వెంకటేష్ ఆద్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ హాజరై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి జి ఎం అపర్ణా రెడ్డి చేతులమీదుగా ట్రాక్టర్ తాళాలు స్వీకరించారు. సదరు ట్రాక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయానికి చేరుకుంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ట్రాక్టర్ ను అందజేసినందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణ శ్రీ కృతజ్ఞతలు తెలిపారు. నగర పాలక సంస్థ పారిశుద్ధ్య అవసరాలకు ఈ ట్రాక్టర్ ను ఉపయోగించుకుంటామని ఆమె తెలిపారు.

# పారామెడికల్ సిబ్బందికి ప్రమోషన్లలో పదోన్నతులు కల్పించండి...

**- జేబీసీసీఐ ప్రకారం ప్రకాశం ప్రమోషన్స్ ఇప్పించగలరు.**



అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్12
సింగరేణి యాజమాన్యం ఇటీవల నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ లో మెడికల్ డిపార్ట్మెంట్ క్యాడర్ నర్సింగ్ సిబ్బందికి ఆఫీసర్లుగా పదోన్నతులు కల్పిస్తూ ఏ గ్రేడ్ లో ఐదు సంవత్సరాలు విధులు నిర్వహించిన సిబ్బందికి ఈ1 గ్రేడ్ (ఎగ్జిక్యూటివ్) ప్రమోషన్స్ కల్పించనున్నట్లు రికగ్నైజ్డ్ యూనియన్ యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రి ఏసిఎం ఓ డాక్టర్ అంబిక ద్వారా సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కి ఏరియా ఆసుపత్రి పారా మెడికల్ సిబ్బంది వినతి పత్రం ఇచ్చారు. పారామెడికల్ క్యాడర్స్ అయిన ఫార్మాసిస్టులు, రేడియో గ్రాఫర్స్, సిటీ స్కాన్ టెక్నీషియన్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఫిజియోథెరపీ టెక్నీషియన్స్, డైటీషియన్, రిప్రాక్షనిస్ట్ లను కూడా జేబీసీసీఐ ప్రకారం ఇప్పటివరకు నర్సింగ్ సిబ్బంది లాగానే సమానంగా ప్రమోషన్స్ పొందారన్నారు. అలాగే మిగతా క్యాడర్స్ అన్నిటికీ ప్రమోషన్స్ వచ్చే విధంగా కృషి చేయాల్సిందిగా యాజమాన్యాన్ని, గుర్తింపు సంఘాన్ని కోరారు. చీఫ్ టెక్నీషియన్స్ గా అన్ని క్యాడర్స్ కి ఏరియాల వారిగా అర్హత గల వారికి ప్రమోషన్స్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న, డి వై సి ఎం ఓ శ్రీనివాస్, పారా మెడికల్ సిబ్బంది యాదవ రెడ్డి, బి డి శాస్త్రి, ముక్తార్, బాలచందర్, సుచరిత, వెంకటేశ్వర్లు, పద్మలత, రత్నమాల, శ్రీనివాస్, హెప్సీ హెలెన్, శ్రీనివాస్, సంపత్, ఎక్సరే, ల్యాబ్, సిటీ స్కాన్, ఫిజియోథెరపీ, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

# అమర జ్యోతి కేంద్రాన్ని త్వరలో ప్రారంభించాలి

**సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేస్తా డాక్టర్ జి. చిన్నారెడ్డి**



అక్షర వేదం /వనపర్తి:
అమర వీరుల స్మారక అమర జ్యోతి కేంద్రాన్ని సందర్శించిన చిన్నారెడ్డి హైదరాబాద్ లో రాష్ట్ర సచివాలయం ఎదురుగా నిర్మించిన అమరవీరుల స్మారక అమర జ్యోతి కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాల్సిన ఆవశ్యకత ఉందని, అందు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని త్వరలో కలిసి విజ్ఞప్తి చేస్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు.బుధవారం అమర వీరుల స్మారక అమర జ్యోతి కేంద్రాన్ని చిన్నారెడ్డి సందర్శించారు.తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అమరులైన 1969 తొలి దశ, 2000 -14 మలి దశ ఉద్యమకారుల స్మారకం కోసం నిర్మించిన అమర జ్యోతి కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు.అమర జ్యోతి కేంద్రాన్ని ప్రజల సందర్శనం కోసం వెంటనే ప్రారంభించాల్సిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంగణంలో భారీ సమావేశ మందిరం, క్యాంటీన్, విశాలమైన ప్రదేశం, ఎస్కాలెటర్స్ ఉండటాన్ని చిన్నారెడ్డి గమనించారు.అమర వీరుల స్మారక కేంద్రం నిర్మాణానికి ప్రణాళిక రూపొందించిన ప్రముఖ శిల్పి ఎం. వీ. రమణా రెడ్డి అమర జ్యోతి ప్రాంగణాన్ని దగ్గర ఉండి చిన్నారెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఫౌండర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ గంటా జలంధర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# పేదల తిరుపతిగా ప్రసిద్ధికెక్కిన కలియుగదైవం కురుమూర్తి స్వామి.

**కొలిచిన వారికి కొంగుబంగారం కురుమూర్తి రాయుడు.**
**సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి .మాజీ మంత్రి**



అక్షర వేదం/ వనపర్తి :
కురుమూర్తి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ మర్యాదలతో అధికారులు,అర్చకులు స్వాగతం పలికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పాలిట ఆరాధ్యదైవం కురుమూర్తి స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.కె.సి.ఆర్ వారి హయాములో ఆలయ అభివృద్ధి కోసం కృషి చేశారని ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## దస్తగిరి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్12**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గోదావరిఖని ప్రెస్ క్లబ్ బాయ్ దస్తగిరి కుటుంబాన్ని బుధవారం రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరమర్శించారు. 30 సంవత్సరాలుగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బాయ్ గా దస్తగిరి పని చేస్తు ఇక్కడి రాజకీయ నాయకులతో అభిమానంతో ఉండేవారని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గుర్తుచేశారు. దస్తగిరి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో దస్తగిరి కుటుంబ సహాయ నిధికి చందర్ 10వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూతి తిరుపతి తదితరులున్నారు.

## స్మోకింగ్ జోన్ (కేఫ్) సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకోవాలి: డివైఎఫ్ఐ



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్12**

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో మైనర్ యువతనే టార్గెట్ చేసుకుంటూ విచ్చలవిడిగా 'కెఫ్' ల పేరుతో స్మోకింగ్ జోన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని వాటి పై వెంటనే కఠిన చర్యలు తీసుకొవాలని మైనర్ల ఆరోగ్యాలను కాపాడాలని అదనపు కలెక్టర్ రామగుండం మున్సిపల్ కమిషనర్ జె అరుణశ్రీని కోరారు. ఈ మేరకు బుధవారం డివైఎఫ్ఐ గోదావరిఖని టౌన్ కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్, కమిషనర్ అరుణశ్రీ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్, గోదావరిఖని పట్టణ కార్యదర్శి అట్ల శివకుమార్, నాయకులు సూర్య మాట్లాడుతూ.. పారిశ్రామిక ప్రాంతంలో ఇప్పటికే ఒకవైపు కాలుష్యం, మరోవైపు కలుషిత పదార్థాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిలో కనబడుతున్నాయని, ఇవే కాకుండా మైనర్ యువతనే ప్రధాన పెట్టుబడి లక్ష్యంగా కెఫ్ ల పేరుతో పారిశ్రామిక ప్రాంతంలో విచ్చలవిడిగా స్మోకింగ్ జోన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని వీటి ద్వారా ఇక్కడ ఉన్న మైనర్ యువత అంతా కూడా పెడదారి పడుతూ వారి ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారురు. అంతే కాకుండా అవి ఏర్పాట్లు చేసే యజమానులు అమ్మే వారిని కూడా మైనర్లనే నామమాత్ర జీతాలకు పెట్టుకొని వీటిని నడపడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని అన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు సంబంధిత వన్ టౌన్ పోలీస్ శాఖ వారు సంయుక్తంగా మైనర్ యువత ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారిన ఈ కెఫ్ స్మోకింగ్ జోన్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకొని యువత ఆరోగ్యాలను ప్రాణాలను కాపాడవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

## అండర్-19లో ఇండియా క్రికెట్ జట్టుకి హైదరాబాద్ కుర్రోడు



**హైదరాబాద్, నవంబర్ 12 (అక్షర వేదం) :**

హైదరాబాద్ నుండి యువ క్రికెటర్ అండర్ 19 ఇండియా టీంలోకి ఎంట్రీ ఇచ్చాడు. నాంపల్లి మల్లెపల్లికి చెందిన మహమ్మద్ మాలిక్ ను బీసీసీఐ అండర్ 19 ఏ టీమ్ లో అవకాశం కల్పించింది. ఇటీవల బిసిసిఐ నిర్వహించిన అండర్ 19 వినూ మాంకడ్ ట్రోఫీలో హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ మాలిక్ టాప్ వికెట్ టెకర్ గా నిలవడంతో ఈ అవకాశం దక్కింది. దీనితో అతని తండ్రి మహ్మద్ అబ్దుల్ సుబాన్ ఆధ్వర్యంలో లక్డికపుల్ లో మ్యాగ్నెట్ ఇన్ఫ్రా సంస్థ కార్యాలయంలోని సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సంబరాలు చేశారు. ఇండియన్ పాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ ప్రేరణతో ప్రాక్టీస్ చేసి, అండర్ 19 టీమ్ కు సెలెక్ట్ అయినట్లు మహమ్మద్ మాలిక్ తెలిపారు. ఈ నెల 17న బెంగళూరు వేదికగా ఆఫ్ఘనిస్తాన్ తో జరగనున్న సిరీస్ లో పాల్గొననున్నట్లు మాలిక్ అన్నారు. భవిష్యత్తులో ఇండియన్ టీమ్ కు ప్రాతినిధ్యం వహించడం తన డ్రీమ్ అన్నారు. ఆ దిశగా తాను మెరుగైన ప్రదర్శన ఇస్తానని మాలిక్ స్పష్టం చేశారు. తాను కూడా క్రికెటర్ నేనని ఇండియా టీంకి ఆడాలనే కోరిక తన కొడుకు ద్వారా నెరవేరిందని తండ్రి మామ దబ్బుల్ సుభాన్ తెలిపారు. తాను కూడా క్రికెటర్ నేనని, ఇండియా టీంకి ఆడాలనే కోరిక తన కొడుకు ద్వారా నెరవేరిందని తండ్రి మహమ్మద్ అబ్దుల్ సుభాన్ తెలిపారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు

**-బలహీన వర్గాల విద్యార్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి.**
**-ఎంపీ ఆర్ కృష్ణయ్య.**
**-చలో భద్రాచలం విద్యార్థి మహా గర్జన పోస్టర్ ఆవిష్కరణ.**



**అక్షర వేదం,హైదరాబాద్:**

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు తప్పవని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. విద్యలో వెనుకబడిపోయిన బలహీన వర్గాల విద్యార్థులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ నేతృత్వంలో 26న జరిగే చలో భద్రాచలం విద్యార్థి మహా గర్జన పోస్టర్ను బుధవారం విద్యానగర్ బిసి భవన్ లో ఆర్ కృష్ణయ్య ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్స్ కళాశాలలకు సొంత భవనాలు నిర్మించి నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. అరకొర వసతులతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్వాలిటీ విద్య ఆరోగ్యం సంక్షేమ సౌకర్యాలు కల్పించాల్సిన సామాజిక బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు కావలసినట్టుగా కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ ఇస్తుందని.. కానీ రాష్ట్రంలో వారు చదువుకునేందుకు భవనాలు లేకపోవడం బాధాకరమన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడమే కారణమని ముఖ్యమంత్రి పదేపదే చెప్తున్నారని దానికి అంగీకారిస్తున్నాం.. కానీ మల్టీ నేషనల్ కంపెనీల సాయం సీఎస్ఐఆర్ ఫండ్స్ తో అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనేక విషయాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తున్నారని.. ఇచ్చేవారు ఉన్నారు కాబట్టే అడుగుతున్నామని సీఎం వీటి పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. అలానే 26న భద్రాచలంలో జరిగే విద్యార్థి మహా గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూరెళ్ళ మహేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోని పరిస్థితి ఉందని విమర్శించారు. భద్రాది కొత్తగూడెం జిల్లాలో ముప్పు మండలాల్లో చదువుతున్న విద్యార్థులు అన్యాయం అయిపోతున్నారని వెంటనే తెలంగాణలో కలిపి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లా పల్లి అంజి మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారికి మద్దతుగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామళ్ళ సత్యం, నీల వెంకటేష్, అనంతయ్య, కూరెళ్ళ ఉదయ్, చంద్రశేఖర్, నాని, శివ, సిద్దు, సాత్విక్, మోహన్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ పొలిటికల్ ఫ్రంట్ గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా పలుసం రాజు గౌడ్



**హైదరాబాద్, నవంబర్ 12 (అక్షర వేదం) :**

తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా పలుసం రాజు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాజు గౌడ్ కు ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. అనంతరం బాల్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పటిష్టానికి, ఫ్రంట్ నియమ, నిబంధనలు, లక్ష్యాలు, బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక చైతన్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బీసీ పొలిటికల్ ఫ్రంట్ గ్రేటర్ అధ్యక్షులుగా గండోళ్ళ దామోదర్ గౌడ్



**హైదరాబాద్, నవంబర్ 12 (అక్షర వేదం) :**

తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా గండోళ్ళ దామోదర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం దామోదర్ గౌడ్ కు ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాల్ రాజ్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. అనంతరం బాల్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఫ్రంట్ పటిష్టానికి, నియమ, నిబంధనలు, లక్ష్యాలు, బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక చైతన్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్తీకవన భోజనాలు



**హైదరాబాద్, నవంబర్ 12 (అక్షర వేదం) :**

తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రకరకాల రుచుల సమ్మేళనాన్ని వనభోజన కార్యక్రమంలో ఆహా అనే విధంగా వంటకాలని తీసుకుని వచ్చి తమ సభ్యులందరికి అందించారు. అలాగే మహాత్మా గాంధీ శాంతి పురస్కార్ అవార్డు గ్రహీత కాశమోని శ్యామ్ రావ్ ముదిరాజ్ కు తమ సభ్యుడుగా ఉండడం చాలా గర్వకారణంగా ఉందని, చిరు సత్కారంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ నాలుగు సంవత్సరాల నుండి వివిధ కార్యక్రమాలు ఎప్పుడూ నిర్వహిస్తూ ఉంటామని అన్నారు. మొదట తొమ్మిది మందితో మొదలై 600 మంది కావడం కూడా చాలా గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు గవిని ప్రకాష్ రెడ్డి, ఇన్చార్జి ఏషాలా ఈశ్వర్ నేత, మహిళ ఇన్చార్జ్ స్వప్న, కోశాధికారి కే.వెంకటేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ఐల రవీందర్ గౌడ్, బెజ్జంకి సుజాత, వర్కింగ్ ప్రెసిడెంట్ మధుసూదన్ గౌడ్, కల్చరర్స్ చైర్మన్ మహేశ్వరి గౌడ్, మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గంగపుత్ర, మహిళలు, సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గిరిజన బిడ్డ బాబు నాయక్ ప్రాణహాని జరిగితే పోలీసులే బాధ్యత వహించాలి

**-అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.**
**-అక్రమ ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి.**
**-బీరం.హర్షవర్ధన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే.**

**అక్షర వేదం/ వనపర్తి:**



కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆగడాలు మితిపోరుతున్నాయని పోలీస్ అధికారులు కూడా అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ బి.ఆర్.ఎస్ నాయకులను, కార్యకర్తలను వేధిస్తున్నారని మాజీ ఎం.ఎల్.ఏ బీరం. హర్షవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. తెల్లరాలపల్లి తాండలో బాబు నాయక్ కుటుంబంపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండిస్తూ జిల్లా ఎస్.పి ని కలసి పానగల్ ఎస్. ఐపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాబు నాయక్ ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నారని వారికి ఏమైనా జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎద్దేచ్చగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందంది అని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశములో మాజీ ఎం.పి.పి శ్రీధర్ రెడ్డి,జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మండల అధ్యక్షులు వీర సాగర్,కో కన్వీనర్ తిలక్,సుధాకర్ యాదవ్,రాజేశ్వర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# నిత్యం యోగ చేయండి-ఆరోగ్యంగా ఉండండి జి.ఎం లు

**అక్షర వేదం, సెప్టెంబర్ 12 రామగిరి.**

నిత్యం యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు.సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ (ఐ.ఆర్.యస్) ఆదేశాలమేరకు సింగరేణి సంస్థలో పని చేయు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ కొరకు 'షణ్ముక శివచంద్ర' హైదరాబాద్ యోగా గురువుచే "ప్రాచీన యోగా దినచర్య" కార్యక్రమం "మిషన్ హెల్తి సింగరేణి" అనే కార్యక్రమం స్థానిక సిఎస్పిఓఎ క్లబ్ నందు బుధవారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ఉద్యోగుల





ఆరోగ్య పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు సమాజంలో ముఖ్యంగా మంచి కుటుంబం, మంచి ఉద్యోగిగా యోగా వలన కలుగు ఫలితాల గురించి ఈ కార్యక్రమం చైర్మన్ ఏర్పాటు చేయడం జరిగినదని ఇట్టి దానిని ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు యోగ ఆచరించి ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలిపారు.

తదుపరి యోగా గురువు 'షణ్ముక శివ చంద్ర' సుదీర్ఘ అనుభవం 15 సంవత్సరాల శాస్త్రీయ పరిశోధన అవగాహన కార్యక్రమంలో భాగంగా యోగా వలన కలుగు ఫలితాలు ఆరోగ్య పరిరక్షణ కొరకు తీసుకోవలసిన చిన్న పాటి సూక్ష్మ వ్యాయామాల మీదా జబ్బుల నివారణ తదితర వాటి మీదా అవగాహన కలిగించడం జరిగింది.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, శ్రీనివాస్ రావు, ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖర బాబు, కె.యాదయ్య, ఎస్వోటూజిఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ తో పాటు వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీపీఎస్ ను రద్దుచేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి!

**-నగదు రహిత వైద్య పథకాన్ని వెంకటనే ప్రారంభించాలి!!**

**-ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి!!!**

**-టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్**

**అక్షర వేదం/మహాముత్తారం, నవంబర్ 12:**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్)ఆధ్వర్యాన మహాముత్తారం మండలంలోని మీనాజిపేట, బోర్లగూడెం, నిమ్మగూడెం పాఠశాలల్లో , గిరిజన ఆశ్రమ పాఠశాల పెగడపల్లిలో టీచర్లతో సమావేశాలను నిర్వహించి విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై చర్చించడం జరిగింది.ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బానోతు సేవా నాయక్, మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగులకు పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ పడ్డ విధంగా ఉద్యోగులకు నగదు రహిత వైద్యాన్ని అందించే విధంగా హెల్త్ కార్డులను



మంజూరి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలల, ఉపాధ్యాయుల పెండిరగ్ సమస్యల పరిష్కారం కోసం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మూడు దశల పోరాటాలను నవంబర్, డిసెంబర్ నెలలో నిర్వహిస్తున్నామని, సమస్యల పరిష్కారానికి గిరిజన సంక్షేమ శాఖ చొరవ తీసుకోవాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు వేతన సవరణకై ఇచ్చిన ప్రతిపాదనల ఆధారంగా పే-రివిజన్ కమీషన్ రూపొందించిన పిఆర్సి రిపోర్టును ప్రభుత్వం వెంటనే ప్రకటించి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో దాటవేత ధోరణీని ప్రదర్శిస్తున్నదని, ఉపాధ్యాయుల, పెన్షనర్ల వివిధ రకాల పెండిరగ్ ఆర్థిక బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. 317 జి.ఓ. ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు 3 సంవత్సరాల తాత్కాలిక బదిలీ కోసం విడుదల చేసిన 190 జి.ఓ. లో మార్పులు చేయాలని, ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ జి.ఓ.25 ప్రకారం చేయాలనే నిబంధనలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.పాఠశాలల పనివేళల్లో ఉపాధ్యాయులను తరగతి బోధనకు దూరం చేసే విధంగా నిర్వహించే వృత్యంతర శిక్షణలను నిలిపివేయాలని, వేసవి సెలవుల్లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే విడుదల చేయాలని, గురుకుల, మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు.ఈ సమావేశాల్లో జిల్ల ప్రధాన కార్యదర్శి జగపతిరావు , ఉపాధ్యక్షులు సాంబయ్య, సీనియర్ నాయకులు సతిష్ ప్రకాష్ లు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట లో ఘనంగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-కొడవటూరు సిద్ధేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు**

**-మండల ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తా**

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి**

**బచ్చన్నపేట నవంబర్ 12( అక్షరవేదం)**

బచ్చన్నపేట మండల కేంద్రంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తనయుడు రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల ఇంచార్జ్ బండకింది హరిబాబు గౌడ్ అధ్యక్షతన మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కొడవటూర్ సిద్దేశ్వర స్వామి సన్నిధిలో సిద్దుల గుట్ట చైర్మన్ డైరెక్టర్లు బ్రాహ్మణ ఉత్తములచే ఆశీస్సులు



అందించారు సిద్దేశ్వర స్వామి సందర్శించుకుని బచ్చన్నపేట పాత బస్టాండ్ నుండి ర్యాలీగా కాంగ్రెస్ శ్రేణుల మధ్య చౌరస్తా చేరుకొని కాంగ్రెస్ కుటుంబ కార్యకర్తలు ఏర్పాటు చేసినటువంటి కేక్ కట్ చేశారు అనంతరం శ్రీనివాస గార్డెన్లో జరిగిన సమావేశంలో కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట మండల ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలన్నారు వెంటనే పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానన్నారు తన జన్మదిన వేడుకలు బచ్చన్నపేటలో జరుపుకోవడం చాలా సంతోషం అన్నారు ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, ఆల్వాల ఎల్లయ్య,జ్యోతిభాస్కర్ గిద్దెల రమేష్,మసపేట రవీందర్ రెడ్డి, బందారం క్రాంతి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కావ్యశ్రీ రెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఎద్దు హరీష్, పట్టణ అధ్యక్షులు మహాత్మ చారి, గుర్రం బాలరాజు,నరేష్ అన్ని గ్రామాల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మాజీ వార్డ్ మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిమ్మగూడెం యువజన కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక....

**- అధ్యక్షుడిగా చిడం వెంకటేష్**

**అక్షర వేదం/మహా ముత్తారం, నవంబర్ 12:**

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, దుద్దిల్ల శ్రీధర్ బాబు , టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు గారి ఆదేశాల మేరకు, యువజన కాంగ్రెస్, మండల అధ్యక్షుడు జాటోత్, వంశి రాజ్ ఆధ్వర్యంలో, మహా ముత్తారం మండలం, నిమ్మగూడెం, గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షుడు చేయడం వెంకటేష్,ఉపాధ్యక్షుడి జాడి సుదర్శన్,ప్రధాన కార్యదర్శి ఆవుల కుమారస్వామి,కార్యదర్శి జనగాం రమేష్,కోశాధికారి హాట్కర్ ఉదయ్ సింగ్,అధికార ప్రతినిధి భూ ఖ్య దేవేందర్,ప్రచార కమిటీ కన్వీనర్: పులియాల సురేష్,ను ఎన్నుకోవడం జరిగింది. ఈ



కార్యక్రమంలో మండల పార్టీ సంయుక్త కార్యదర్శి, ధన్సింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రెటరీ భౌతు రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ జనగాం అజయ్, నాయకులు జాడి సడవలి, చీడం సుధాకర్, చిడం భూషణం, ఇస్లావత్ పరశురాం, పెద్ద రాజయ్య, గౌరవేణి రఘుపాల్, యువజన కాంగ్రెస్ నాయకులు, కండెల వినయ్, మారుపాక రాజేంద్రప్రసాద్, జాడి విజయ్, జడల కుమారస్వామి, చిడం మధుకర్, తోర్రం చోక్కారావు, కోరుట్టి రాజశేఖర్, చిడం రాకేష్, జరుపుల గుణ, చిడం రాజు, ఎలకొండ మహేష్, చిడం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓసీ1 నూతన ప్రాజెక్ట్ అధికారికి ఐఎన్టీయూసీ నాయకులు స్వాగత సన్మానం

**-గనిలో సురక్షితపనులతో, అధిక ఉత్పత్తికి పూర్తి సహకారాన్ని యూనియన్ పరంగా అందిస్తాం**

**-ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**



**అక్షర వేదం, సెప్టెంబర్ 12 రామగిరి**

ఎస్ఎంఎస్ ప్లాంట్ నుండి ఆర్జీ3 ఓసీ1 నూతన ప్రాజెక్ట్ అధికారిగా బదిలీపై వచ్చి పదవిబాద్యతలు చేపట్టిన ప్రవీణ్ ఫాటింగ్ ని ఐఎన్టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో స్వాగతం పలుకుతూ, అలాగే జింగిటి రాజశేఖర్ ఓసీ2 బదిలీపై వెళుతున్న తరుణంలో వారి పూర్తి సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ కాటన్ శాలువాలతో ఘనంగా సన్మానించిన ఓసి1 ఆపరేషన్ సైట్ ఆఫీస్ ఐఎన్టియూసి నాయకులు. ఈ సందర్భంగా నూతన ప్రాజెక్టు అధికారికి గనిలో సురక్షితంగా పనులు నడుపుకొనుటకు యూనియన్ పరంగా పూర్తి సహకారాన్ని అందించి ఉత్పత్తికి తోడ్పడుతామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎం ప్రభాకర్ రెడ్డి, మామిడి సాంబయ్య, తిరుపతిరావు, పంజాల వెంకటేశ్వర్లు, మోత్కూరి సాంబయ్య, జక్కుల చంద్రయ్య, రాజిరెడ్డి, ప్రవీణ్, నాగరాజు, రవికుమార్, గంధం శ్రీనివాస్, అడ్డురీ ఓదెలు, తాళ్ల రాజం, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# 100 మాస్టర్ లను 150 కి పెంచడం కార్మికులను వేధించడమే


**- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి**



**అక్షర వేదం,సెప్టెంబర్ 12 రామగిరి.**

100 మాస్టర్లను 150 కి పెంచడం కార్మికులను వేధించడమే అని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ -3 ఏరియాలోని సిహెచ్పి లో బుధవారం సిఐటియు ఓసిపి-1 ఫిట్ సెక్రటరీ ఇందూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ద్వారా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు నాయకులు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ, సంవత్సరం లో తప్పనిసరి 100 మస్టర్ల నుండి 150 కి పెంచి కార్మికులను వేధించడం సరి కాదని, అనారోగ్య కారణాలతో విధులకు సరిగ్గా హాజరు కాని కార్మికులకు అన్యాయం జరిగే అవకాశం ఉందనీ అన్నారు.అలగే గుర్తింపు సంఘం అక్కడ యాజమాన్యం దగ్గర వత్తాసు పలికి, ఇక్కడ కార్మికుల దగ్గర మెమొరండాలు, ధర్నాలు చేస్తు ద్వంద వైఖరి అవలంబించడం సరి కాదని ఆయన ఎద్దేవా చేశారు.అదేవిధంగ స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు బహిష్కరించడం, మళ్లీ జెఏసి మీటింగ్ లలో పాల్గొంటూ, కార్మికులని మోసం చేస్తున్నారని అనారు. అలగే సొంతింటి పథకం మీద సిఐటియు వద్ద పూర్తి ప్రణాళిక ఉందని, యాజమాన్యం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. అలగే మెడికల్ బోర్డ్ ని వెంటనే యదావిధంగా నిర్వహించాలని, మెడికల్ జరిగి పెండింగ్ లో ఉన్న డిపెండెంట్లకి వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి-3 బ్రాంచ్ అధ్యక్షులు ఎ శ్రీనివాస్,చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరి ఎం వెంకటేశ్వర్లు,బ్రాంచ్ నాయకులు ఎద్దు కుమార్,గోపాల్,అహ్మద్ పాషా, కారం సత్తయ్య,సదానందం,రాజేశం,రాజేష్,జగదీశ్,శశి, మల్లయ్య, మల్లేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వోడ్నాల చిన్న మల్లయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్షర వేదం/మంథని,నవంబర్12:**

మంథని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్ తండ్రి కీర్తి శేషులు చిన్న మల్లయ్య కొద్దిరోజుల క్రితం అనారోగ్య కారణ రీత్యా స్వర్గస్తులైనారు.బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి దశ దిన కార్యక్రమంలో పాల్గొని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ పెంద్రి రమ,సురేష్ రెడ్డి,సీనియర్ మహిళా కాంగ్రెస్,మహిళా విభాగం అధ్యక్షురాలు మాదేశి పద్మ,ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్త హుస్సేన్ బి,కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

## అభిమానులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు సినియర్ నాయకుల మధ్య నూకల అభినవ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**అక్షర వేదం/ మరిపెడ మండల కేంద్రం ,ఆర్ అండ్ బి అతిథి గృహం:- నవంబర్ 12.**
నేడు మరిపెడ ఆర్ఎంబి గెస్ట్ హౌస్ నందు గవర్నమెంట్ విప్ మరియు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు నూకల అభినవ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అభినవ రెడ్డి కి షాలువా కప్పి కేక్ కట్ చేయించడం జరిగింది

## మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో 44 లక్షలతో నిర్మించిన టెన్నిస్ కోర్టు ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు




**అక్షర వేదం/మంథని,నవంబర్12:**
మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రూ.44 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన టెన్నిస్ కోర్టును బుధవారం రోజున ఐటీ,పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లాంచనంగా ప్రారంభించారు.అనంతరం టెన్నిస్ కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్లు ఆన్ చేసి క్రీడాకారులతో కాసేపు టెన్నిస్ ఆడారు.విద్యార్థులు చదువుతో పాటు,ఆటల్లో అన్ని రంగాల్లో రాణించాలనే లక్ష్యంతో నిధులు వెచ్చించి టెన్నిస్ కోర్టు ఏర్పాటు చేశామని అన్నారు.ఆటలు శరీర దృఢత్వానికి ఎంతో దోహదం చేస్తాయని వారు అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మంత్రి శ్రీధర్ బాబు,కలెక్టర్ కోయ శ్రీహర్షను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,మంథని ఆర్డీఓ సురేష్,ఎమ్మార్వో కుమారస్వామి,ఎఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న,సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,పిఈటిలు దొమ్మటి రవీందర్,కొమరోజు శ్రీనివాస్,కృష్ణ, క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## మహదేవపూర్ బాలికల పాఠశాల క్రీడాకారులను అభినందించిన డి. ఇ. ఓ



**అక్షర వేదం/మహాదేవపూర్, నవంబర్ 12:**
మహాదేవపూర్ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాలను బుధవారం నాడు సందర్శించారు. ఇందులో భాగంగా ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలలో మండల ,జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయిలలో ఆడిన క్రీడాకారులను డి . ఇ. ఓ. రాజేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి. ఇ. ఒ మాట్లాడుతూ బాలికల పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు .రాష్ట్రస్థాయికి ఎంపిక అయినా క్రీడాకారులను అభినందించారు. పాఠశాల విద్యార్థుల క్రీడాభివృద్ధికి ఉదయం ,సాయంత్రం మెలుకువలు నేర్పుతూ విశేష కృషి చేస్తున్న ఆ పాఠశాల పీడి గురుసింగా పూర్ణిమను జిల్లా విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి .శ్రీనివాస్ , ఎం ఇ.ఓ ప్రకాష్ బాబు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## దివంగత నేత నూకల నరేష్ రెడ్డి తనయుడు కాంగ్రెస్ పార్టీ యువనాయకులు నూకల అభినవ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- వేడుకలలో పాల్గొన్నా డిప్యూటి స్పీకర్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే.**



**అక్షర వేదం/మరిపెడ మండల కేంద్రం,ఆర్.అండ్.బి.గెస్ట్ హౌస్:- నవంబర్ 12.**
తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే, డాక్టర్ రామచంద్రనాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దివంగత నేత నూకల నరేష్ రెడ్డి తనయుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ నూకల అభినవ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయనకు భవిష్యత్తులో రాజకీయ ప్రస్థానంలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని స్నేహపూర్వక వాతావరణంలో స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయకుడు అంటే..!వినే ఓపిక వుండాలి..!!మన రెడ్డి గ లాగ..!!! ?

**అక్షరవేదం/నర్సింహులపేట మండలం కౌసల్యాదేవి పల్లి :-నవంబర్ 12.**

ఆ అయోమయపు ఫోన్ కాల్...
ఓ ఓపిక తో కూడిన భరోసా!
ఆ ఓపిక లేకుంటే...ఈ కథ మనకు తెలిసేదా?
" అయ్యా....,
నేను సెలెక్ట్ అయినా !
జమ్మూ కాశ్మీర్ పోవాలి!!
నన్ను పంపించండయ్యా !!! "

సంతోషంతో మెరుస్తా వుండే కూతుర్ని చూసి ఆ తండ్రికి గుండె జారిపోయినంత పనైంది.
"జమ్మూ కాశ్మీరా?
అది యాడ వుంది బిడ్డా? ?? "...
ఆ మాటల్లో సంతోషం కన్నా ఎక్కువ బెదురు... ఒకపక్క కూతురి గెలుపు, మరోపక్క ఆ గెలుపును నిలబెట్టలేని పేదరికం... ఏం సెయ్యాలో పాలుపోని తనం కనపడింది. ఈ లొడలొడ పరిగెత్తే కాలంలో, తన గోస వినేది యవరు? ఏం సెయ్యాలో తెలీక, వణుకుతా వుండే సేతుల్తో మన నర్సింహులపేట మండలం కౌసల్యాదేవి పల్లి ఊరు పెె(ద్ద) మనిషి, మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి కి ఫోన్ చేశారు.
" రెడ్డయ్య...
దండాలప్పా...
నా బిడ్డ యేందో అంటా వుంది...
యేదో కాశ్మీర్ అంట...
సెలెక్ట్ అయినా అంటాంది...
దానికి డబ్బులు అయితాయంట...
నాకేం పాలుపోతా లేదు రెడ్డయ్య..."

ఆ తండ్రి గోసలో స్పష్టత లేదు, ఒట్టి బెదురు మాత్రమే వుంది. ఆయనొక నాయకుడు. సెకను తీరుబాటు లేని బతుకు. కానీ, రెడ్డి .., ఆ మాటల్ని..!గాలికి వదిలిపెట్టలేదు..!!యేందిరాఅని కసురుకోలేదు..!!!పని వుంది, మల్ల సెయ్..!అని ఫోన్ పెట్టెయ్యలేదు..!!ఆడనే మొదలైంది..

అసలైన నాయకతనం...?ఆయన, విసుక్కోకుండా, ఆ తండ్రి గోసను మొట్టమొదట ఓపికగా ఇన్నాడు. ఆ సమస్య ఏందో తెలుసుకునేదానికి తన విలువైన టైం ఇసినారు. "సరే,ఆ పాపకి ఫోన్ ఇయ్యి" అన్నారు. ఆ అమ్మాయితో మాటాడితే... ఆ పాపకు కూడా "సెలెక్ట్ అయినా, కాశ్మీర్ పోవాల" అని తెలుసు



తప్ప, స్పష్టత సెప్పలేకపోతాంది. విషయం అర్థం కాకపోయినా, దాంట్లో యేదో పెద్ద తీవ్రత వుందని పెద్దయ్య గ్రహించారు. "సరే అమ్మా, మీ కోచ్ నెంబరు ఇయ్యి" అని, తిన్నగా నేరుగా ఆ పాప తైక్వాండో కోచ్‌కే ఫోన్ చేశారు.అప్పుడు బైటపడింది ఆ గుండెను పిండేసే నిజం! కోచ్ అంతా వివరంగా సెప్పారు:' రెడ్డిగారు...మన నర్సింహులపేట బిడ్డ, మహబూబాద్ గురుకులంలో సదువుతాంది. 'స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (SGF)' తరపున అండర్-19 కాడ జాతీయ పోటీలకు సెలెక్ట్ అయింది."ఆ కోచ్ ఒక సెకను ఆగి, గొంతు కాస్త పూడుకపోయింది... సెప్పిన మాటకు రెడ్డి గారి గుండె బరువెక్కింది...?? "కానీ రెడ్డిగారు...మీరు నమ్మరు...ఆ పాప కాడ... 'గార్డు' కూడా లేదు. ఒక్క దెబ్బ గట్టిగా తగిలినా ఆ పేగులు తట్టుకోలేవని నాకు బెదురు రెడ్డిగారు... అయినా ఆ పట్టుదల సూడు... పక్కోల్ల బూట్లు అడుక్కొని ఏసుకొని ఆడి... ఈ రోజు నేషనల్స్‌కు సెలెక్ట్ అయింది!"ఆ కోచ్ ఇంకా సెప్తా, "దయచేసి మీరు ఓ 5-6 వేలు డబ్బులు సాయం జేస్తే సాలు రెడ్డిగారు, పోయి రాక ఖర్చులకు అయితాది. నేనే తీసుకెళ్లి గెలిపిచ్చుకొస్తా. ఒక్కసారి గెలిస్తే, ఆ పాపకి స్పోర్ట్స్ కోటాలో సీటు పక్కా! బతుకే మారిపోతాది." అన్నాడు. ఆ 5-6 వేల మాట ఇనగానే, రెడ్డి గారికి అసలు విషయం ఏందో అర్థమైంది. ఇది ఒట్టి డబ్బుల విషయం కాదు, ఒక సత్తా ఉన్న బిడ్డ భవిష్యత్తు సమస్య అని.వెంటనే ఆ తండ్రికి మల్ల ఫోన్ చేశారు.ఈసారి, రెడ్డిగారు ఆ తండ్రికి అర్థమయ్యేలా, మన యాసలో సెప్పారు:'ఒరేయ్...నీ బిడ్డ యేదో ఆడింది కాదురా...దేశం మొత్తంలో ఆడే ఆటకు మన బిడ్డ సెలెక్ట్ అయిందిరా! జమ్మూ కాశ్మీర్ దాకా పోయి ఆడతాది! మన ఊరు పరువు నిలబెట్టిందిరా!"ఆ మాట ఇన్న తండ్రికి సంతోషంతో పాటు గొంతులో బెదురు..."అవునా రెడ్డయ్య! నా బిడ్డ అంత పెద్దది అయిందా!" ... ఆ తండ్రి గొంతులో సంతోషం ఒక్క సెకనే నిలిసింది. మరుసటి సెకనే ఆ సంతోషాన్ని అతని పేదరికం మింగేసింది??... "కానీ...అంత దూరం పంపించాలంటే... నా వల్ల కాదప్పా రెడ్డయ్య..."ఆ నిస్సహాయతను పసిగట్టిన రెడ్డి గారు, దేవుడులాగ ఆ తండ్రికి ధైర్యం సెప్పారు..."యేమీ కాదు! నువ్వేం బెదిరిపోమాక! నీ బిడ్డ మన ఊరు బిడ్డ. ఇన్ని రోజులు ఏమి లేకపోయినా అంత పట్టుదలతో ఆడింది. ఇప్పుడు ఆ బిడ్డకు కావలసిన కొత్త బట్టలు, గార్డులు, జమ్మూ కాశ్మీర్ పంపించి, గెలిసి తిరిగొచ్చే దాకా అయ్యే ఖర్చులన్నీ నేను సూసుకుంటా! నువ్వు ధైర్నంగా వుండు!"సాయం జేయడం వేరప్పా. ఆ కోచ్ అడిగినట్టు ఆ 5-6 వేలు ఇచ్చి చేతులు దులుపుకోవడం సాయం... కానీ, ఖర్చులన్నీ నేను సూసుకుంటా అని బతుకు మీద భరోసా ఇయ్యడమే అసలైన నాయకతనం.ఆపదలో ఉన్నోడి అయోమయపు మాటల్ని కూడా ఓపికగా ఇనడం... అదే అసలైన నాయకతనం.పెద్దరికం అంటే... అధికారం కాదు, ఆపదలో ఆదుకునే గుండె ధైర్యం అని... హోదా కాదు, పేదోడి కన్నీళ్లు తుడవడం అని రెడ్డి గారు చూపించారు.??ఆడేదానికి కనీసం చెస్ట్ గార్డు కూడా లేని మన బిడ్డ, ఇప్పుడు దొరగారి భరోసా అనే అండతో జమ్మూ కాశ్మీర్ పోతాంది. నేడు రెడ్డి గారు ఆ బిడ్డకు స్వయంగా సెండ్ ఆఫ్ ఇచ్చి, ధైర్యం చెప్పి సాగనంపారు. ఈ రోజు ఆ బిడ్డ గెలుపు లక్ష్యంగా ట్రైన్ ఎక్కింది.ఆ తండ్రి బుజాల మీద నుంచి భారం దిగింది... ఒట్టి భారమే కాదు, కూతుర్ని గెలిపించలేకపోతున్నానే అనే బాధ కూడా దిగింది.ఆ బిడ్డ కండ్లలో ఇప్పుడు నా వల్ల అయితాదా? అనే బెదురు లేదు... పతకం నాదే అనే ధైర్యం, ఆశ మాత్రమే వుంది! 18వ తారీకున జరిగే పోటీలలో ఈ బిడ్డ పాల్గొనబోతుండు. మన నర్సింహులపేట బిడ్డ గెలిచి రావాలని మనసారా కోరుకుందాం!

## ఐ కే పి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**- గాజుల విక్రమ్ బి ఆర్ ఎస్ నాయకులు**



**అక్షర వేదం/ కాటారం, నవంబర్ 12**
కాటారం మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాలలో ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని కాటారం మండల బి ఆర్ ఎస్ నాయకులు గాజుల విక్రమ్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కోత మిషన్లు ప్రారంభం అవుతున్న తరుణంలో రైతులకు వడ్లు కల్లాల్లోకి వస్తాయి గనుక రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే ఐకెపి సెంటర్లను ప్రారంభించాలని మరియు రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపి సొసైటీల సెంటర్ల ద్వారా ప్రారంభించాలన్నారు అవసరమైన సామాగ్రిని కూడా ఏర్పాటు చేయాలన్నారు ప్రభుత్వం రైతుల కష్టాలను గుర్తించి కనీస మద్దతు ధర కల్పించాలన్నారు సన్న రకం ధాన్యంకు అదనంగా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు

## ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని సహాయం చేసే యువ నాయకుడు డోర్నకల్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తున్న మా అన్నయ్య




**అక్షర వేదం/ డోర్నకల్ నియోజకవర్గం ,మరిపెడ మండలం:-**
నవంబర్ 12. నియోజకవర్గంలో ఉన్న ప్రజలే దేవుళ్ళు అన్ని నమ్మిన జననేత మన ప్రియతమ నాయకుడు నూకల నరేష్ రెడ్డి తనయుడు నూకల అభినవ్ రెడ్డి అన్నయ్య కి పుట్టినరోజు శుభాకాంక్షలు మంచి మనసున్న నాయకుడు ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని సహాయం చేసే యువ నాయకుడు డోర్నకల్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తున్న మా అన్నయ్య నూకల అభినవ్ రెడ్డి అన్నయ్య కి హృదయపూర్వక హార్దిక పుట్టినరోజు శుభాకాంక్షలు నూకల అభినవ్ రెడ్డి అన్నయ్య ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నంత స్థాయిలో ఎదగాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని అనుకున్న ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకుంటున్నారు.మీ జరుపుల విజయ్ నాయక్ మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు.

## షేక్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో దివంగత నేత నూకల నరేష్ రెడ్డి స్మృతి వనంలో వారి తనయుడు నూకల అభినవ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అక్షర వేదం/ఏరువాక పురుషోత్తమాయి గూడెం, మరిపెడ మండలం:-నవంబర్ 12.**
మరిపెడ టౌన్ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో దివంగత నేత నూకల నరేష్ రెడ్డి తనయుడు నూకల అభినవ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఏరువాక పురుషోత్తమాయి గూడెం నరేష్ రెడ్డి స్మృతి వనంలో ఘనంగా నిర్వహించారు.వారి చేత కేక్ కట్ చేయించి శాలువ తో సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.షేక్ తాజుద్దీన్ మాట్లాడుతూ దివంగత నేత నూకల నరేష్ రెడ్డి మనందరి అభిమాని డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి వారి హస్తాలతో జరిగినవే అలాగే వారి బిడ్డ నూకల అభినవ్ రెడ్డి ని మన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు వారి సేవా గుణం అనునిత్యం ప్రజల మధ్య ఉండే ఆ యొక్క లక్షణాలు చూస్తే మన యొక్క దివంగత నేత నూకల నరేష్ రెడ్డి తనయుడు నూకల అభినవ్ రూపంలో



ఉన్నారు.అందుకే ఆ అభిమానం ఆ తపన లిరాజు రాజేనయ్యా. లిఅన్నట్లుగా ఉంది.వారి యొక్క శైలి.నిజంగా ఆ ఉదారత భావం రెస్పాండింగ్ నేచర్ మంచి మనస్సు ఉన్నవారికి ఉంటుంది.అభినవ్ రెడ్డి అన్న మీరు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మనసారా కొరుకుంటూ మేమంతా మీ వెంటే ధైర్యం గా అడుగు ముందుకు వేయండి భవిష్యత్తులో మీరు మరింత ఎత్తుకు ఎదగాలి అని కోరుకుంటున్నాము.